TELTEL/12233

# మన ప్రజా ప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 30 శనివారం, నవంబర్ 23 2024, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



● వాటిని మరింతగా పటిష్టం చేసుకోవాలి ● లోక్‌మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు ● రెండురోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీకి ప్రయాణం

## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

హైదరాబాద్,నవంబర్22: భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. '2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్ఠానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్ము అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం అని లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం..

వివరాలు 2లో



## -12,490 మందికి ఉపాధి !

## ఫార్మా కంపెనీల భారీ పెట్టుబడులు

హైదరాబాద్,నవంబర్22: దేశంలోని ప్రముఖ ఫార్మా కంపెనీలు హైదరాబాద్‌లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. తమ కంపెనీల కార్యకలాపాల విస్తరణతోపాటు.. కాలుష్య రహిత గ్రీన్ ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ మేరకు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు సమావేశమయ్యారు. ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, హెటిరో ల్యాబ్స్ కంపెనీల ప్రతినిధులు, టీఎస్ఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఆరు కంపెనీలు కలిసి దాదాపు రూ. 5260 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా ఫార్మా రంగంలో 12490 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించనుంది. ఎంవోయూల ఒప్పందాల ప్రకారం ఎంఎస్ఎన్ లాబోరేటరీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ తో పాటు ఆర్ అండ్ డీ సెంటర్ నెలకొల్పనుంది. లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా ఫార్ములేషన్ యూనిట్లు

వివరాలు 2లో

## రేవంత్ రెడ్డి తలకాయ లేని ముఖ్యమంత్రి

● అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటైనది
● గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాయి
● తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, రేవంత్ క్షమాపణ చెప్పాలి
● మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలంటున్న రైతులు
● రైతులందరూ కళ్లల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారు
● మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ
● ఏం మార్పు వచ్చింది? .. అన్ని పథకాలు బంద్
● మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు




## అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం
- ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన
- నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత
-అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు








2లో

## ములుగు జిల్లాలో ఇద్దరు ఇన్ ఫార్మర్ల దారుణ హత్య

## చెరువుల ఆక్రమణలపై హైడ్రా దృష్టి

అధికారులతో కీలక సమావేశంలో నిర్వహించిన రంగనాథ్

హైదరాబాద్,నవంబర్22: ఇకపై చెరువులు అన్యాక్రాంతం కాకుండా హైడ్రా చీఫ్ రంగనాథ్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైడ్రా ఈ ఏడాది జూలైలో ఏర్పడిందని.. అర్బన్ డిజాస్టర్స్, ఎంక్రోచ్‌ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శుక్రవారం బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు కమిషనర్ రంగనాథ్ కీలక సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ ఈఎన్సీలు, ఇరిగేషన్ సీఈలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీనియర్ అధికారులతో సమీక్ష సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కనుమరుగైన చెరువులపై సంబంధిత శాఖ



అధికారులతో మాట్లాడారు. చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను అధికారులు నిర్ణయించారు. 'ఐఎండీ 1875లో

వివరాలు 2లో

## సన్నాలకు 500 బోనస్ విడుదల



● రైతుల ఖాతల్లోకి నేరుగా జమ

/హైదరాబాద్,నవంబర్22: సన్నాలు పండించిన అన్నదాతల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రైతుల ఖాతాల్లో క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు జమవుతున్నాయి. శుక్రవారం పలు జిల్లాల రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమయ్యాయి. ఇందుకు సంబంధించిన మెస్సేజ్ లు రైతుల మొబైల్ ఫోన్లకు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తామని ప్రకటించడంతో సన్న రకాల ధాన్యం మార్కెట్లోకి పోటెత్తుతోంది. ఈ వానాకాలం సీజన్?లో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. గతానికి భిన్నంగా దొడ్డు రకాల సాగు తగ్గి, సన్నాల సాగు పెరిగింది. సన్నాలకు సర్కార్ రూ.500 బోనస్ ప్రకటించడంతో వీటి సాగు గతంతో పోలిస్తే ఏకంగా 61శాతం పెరిగింది. పోయినేడు వానాకాలంలో వరి సాగు విస్తీర్ణంలో సన్నాల వాటా 25.05 లక్షల ఎకరాలు (38 ?) ఉంటే.. ఈ సారి అది 40.44 లక్షల ఎకరాలకు పెరిగింది. గత ఏడాది వానాకాలంలో 40.89 లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లు సాగైతే, ఈసారి అది 26.33 లక్షల ఎకరాలకు తగ్గింది. సాగు గణనీయంగా పెరగడంతో దిగుబడిలోనూ సన్న ధాన్యం రికార్డులు సృష్టిస్తోంది. ఈ యేడు సన్న వడ్ల దిగుబడి దాదాపు 93.33 లక్షల టన్నులు ఉంటుందని సర్కారు అంచనా వేసింది. దీంతో రాష్ట్రంలో ఇప్పుడు ఏ మిల్లు చూసినా, ఏ కొనుగోలు సెంటర్ చూసినా సన్న వడ్ల రాసులే కనిపి స్తున్నాయి. సన్నవడ్ల కొనుగోలు కోసం ప్రభుత్వం 7,500 సెంట ర్లు ఏర్పాటు చేసింది సర్కార్. కనీస మద్దతు ధరతో పాటు అదన ంగా బోనస్ ఇస్తోంది ప్రభుత్వం. ఖాతాల్లో ధాన్యం సొమ్ముతో పా టు బోనస్ కూడా జమ అవుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇవాళ పలువురు రైతులకు సన్నాల బోనస్ మెస్సేజ్ లు వచ్చాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్ల కు చెందిన ఓ రైతు 46 క్వింటాళ్ల 800 గ్రాముల ధాన్యం విక్రయించగా.. 23,400 రూ.ల బోనస్ మొత్తం తెలంగాణ గ్రామీణ బ్యాంకులోని ఆయన ఖాతాలో జమైనట్లు మెస్సేజ్ వచ్చింది. బాదావత్ నరేశ్, హాతియా తండా, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా నామూడెకరాల్లో పండిన వడ్లను పాలేరు ఐకేపీ సెంటర్ లో మూడు రోజుల కిందట కాంటా వేశారు. 59 క్వింటాళ్ల 20 కేజీలు అయ్యాయి. వాటికి సంబంధించిన డబ్బులు లక్షా 37 వేల 344 రూపాయలు వచ్చాయి.

## ఫిరాయింపులపై స్పీకర్ చర్య తీసుకోవాలి

● లేదంటే సుప్రీంను ఆశ్రయిస్తాం: కెటిఆర్

/హైదరాబాద్,నవంబర్22: ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై శాసనసభాపతి నిర్ణయం తీసుకోకపోతే సుప్రీ ంను ఆశ్రయిస్తామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. అనర్హత పిటిషన్ల విషయమై హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి నేతృత్వంలోని బెంచ్ తీర్పుపై ఆయన స్పందించారు. మొన్నటి వరకు సభాపతిని ఆదేశించే అధికారం కోర్టుకు లేదని వాదించారని కేటీఆర్ గుర్తు చేశారు. రీజనబుల్ పీరియడ్‌లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు సీజే స్పష్టం చేశారని, రీజనబుల్ పీరియడ్ అంటే మూడు నెలలు అని మణిపూర్ కేసులో సుప్రీం ఇచ్చిన తీర్పులో స్పష్టంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.



## 2024 ఉత్తమ అంతర్గత మత్స్యకారుల జాతీయ అవార్డును రాష్ట్రం అందుకోవడం పట్ల ముఖ్యమంత్రి హర్షం...




/హైదరాబాద్,నవంబర్22: 2024 సంవత్సరానికి ఉత్తమ అంతర్గత మత్స్యకారుల జాతీయ అవార్డును తెలంగాణ రాష్ట్రం అందుకోవడం పట్ల సిఎం రేవంత్ రెడ్డి అధికారులను అభినందించారు. మత్స్య పరిశ్రమల అభివృద్ధికి, చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు గుర్తింపుగా ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా అందించే అవార్డు తెలంగాణ రాష్ట్రానికి దక్కింది.కేంద్ర పశు సంవర్థక, మత్స్య, పాడి పరిశ్రమల మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా జాతీయ అవార్డును తెలంగాణ అధికారులు అందుకున్నారు. మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, ఆ శాఖ డైరెక్టర్ శ్రీమతి ప్రియాంక ఆల సచివాలయంలో సీఎం కి అవార్డును అందించారు. తెలంగాణ మత్స్య శాఖ దేశంలోనే అగ్రగామిగా నిలవడంపై ఈ సందర్భంగా సీఎం వారిని అభినందించారు.

## చురుకుగా తెలంగాన తల్లి విగ్రహ ఏర్పాటు పనులు

● పరిశీలించిన సిఎం రేవంత్



/హైదరాబాద్, నవంబర్22: సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులు చురకుగా సాగుఉతన్నాయి. డిసెంబర్ 9న విగ్రహ ఏర్పాటు కు ప్రభుత్వం చురు కుగా సన్నా హాలు చేస్తోంది. పనులు జరుగుతున్న తీరును పరిశీలిం చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పరిశీలి ంచారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## ఫార్మా కంపెనీల భారీ పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

యూనిట్లను స్థాపించనుంది.డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ ఇంజెక్టబుల్, బయో సిమిలర్ల యూనిట్ ఏర్పాటు చేస్తుంది.హెటిరో ల్యాబ్స్ ఫిని షిడ్ డోస్, ఇంజక్టబుల్ తయారీ పరిశ్రమ నెలకొల్పనుంది.మరో నాలుగు నెలల్లో ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా స్థలాలను కేటాయించటంతో పాటు, ఫార్మా సిటీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్ డైరెక్టర్ సతీష్‌రెడ్డి, లారస్ ల్యాబ్స్ ఇడి వివి రవికుమార్, గ్లాండ్ ఫార్మా సిఇఒ శ్రీనివాస్, ఎంఎస్ ల్యాబ్స్ సిఎండి ఎంఎస్ఎన్ రెడ్డి, అరబిందో డైరెక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి, హెటిరో గ్రూప్ ఎండి బి.వంశీకృష్ణ పాల్గొన్నారు.

## చెరువుల ఆక్రమణలపై హైడ్రా దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడింది. హైడ్రా జీహెచ్ఎంసీలో భాగం కాదు. ఇది వరకు ఈవీడీఎం పేరుతో జీహెచ్ఎంసీలో భాగంగా ఉండేది.. అప్పుడు ఐఏఎస్‌లు, కమిషనర్లు ఉండేవారు. ఇప్పుడు సెపరేట్ వింగ్‌గా ఏర్పడింది. హైడ్రాకు మొదటి కమిషనర్‌గా ఉండటం సంతోషంగా ఉంది.దేశంలోనే మొదటి సారి హైడ్రా తీసుకొచ్చారు. కేవలం జీహెచ్ఎంసీలో మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న మరో 27 మునిసిపాలిటీల పరిధిలో హైడ్రా పనిచేస్తుంది.. వాటర్ బాడీస్, గవర్నమెంట్ ల్యాండ్స్, పబ్లిక్ అసెట్స్, లేక్స్ ఆక్రమణలకు గురవుతున్నాయి.. వాటికోసం హైడ్రా పనిచేస్తుంది. హైదరాబాద్ అంటేనే గొలుసు కట్టు చెరువులు.. ఒక చెరువుకు మరో చెరువుకు కనెక్టివిటీ ఉండేది..ఇప్పుడు కనెక్టివిటీ లేదు. నాలాలు కూడా సరిగా లేవు. గట్టి వర్షం పడితే ముంపుకు గురవుతాయి..దివి సీమ ఉప్పెన వచ్చినప్పుడు 10వేల మంది చనిపోయారు. పేదరికం వల్ల చాలామంది ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయారు.'ఐఎండీ వల్ల ముందే ఊహించగలుగుతున్నారు.. డిజాస్టర్స్‌లో కూడా మార్పులు వస్తున్నాయి..దేశంలో అర్బనైజేషన్ పెరుగుతుంది.తెలంగాణలో అర్బనైజేషన్ పెరుగుతుంది. వెహికిల్ పాపులేషన్ 80 లక్షలుగా ఉంది. సిటీ ట్రాఫిక్ అడిషనల్ సీపీగా కూడా ఉన్నాను. 2, 3 సెంటిమీటర్ల వర్షం పడితే మూడు, నాలుగు గంటలు ట్రాఫిక్ జామ్ అవుతుంది. మెట్రో సిటీలలో వాతావరణ మార్పులు ఎక్కువగా ఉన్నాయి. క్లౌడ్ బరస్ట్స్ కూడా పెరుగుతున్నాయి. నాలాలు, చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి.. వర్షం పడినప్పుడు వరద నీరు ఇంకడానికి చాలా సమయం పడుతుంది. సాయంత్రం 4, 5 గంటలకు వర్షం పడితే భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.. ఆ నీరు ఇంకడానికి మార్గాలు లేవు.. సిటీలో 150 వాటర్ లాగింగ్స్ ఉన్నాయి.

# ములుగు జిల్లాలో ఇద్దరు ఇన్ ఫార్మర్ల దారుణ హత్య

/ములుగు జిల్లా: నవంబర్22: తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘ కాలం తర్వాత మావోయిస్టులు బీభత్సం సృష్టించారు. పోలీస్ ఇన్ ఫార్మర్స్ నెపంతో ఓ ప్రభుత్వ ఉద్యోగస్తుడి తో సహా ఇద్దరిని హతమార్చారు. శుక్రవారం రోజున తెల్లవారుజామున వారి ఇళ్ల వద్ద నరికి చంపి పోలీసులకు సవాల్ విసిరారు.ఈ జంట హత్యలు ములుగు జిల్లా వాజేడు మండలం జంగాలపల్లిలో జరిగాయి. తెల్లవారుజామున ఎటాక్ చేసిన మావోయిస్టులు ఇరువురిని హతమార్చారు. మృతులు ఈక అర్జున్,ఈక రమేష్ అనే ఆదివాసీలుగా గుర్తించారు.మృతుడు ఈక రమేష్ ప్రభుత్వ ఉద్యోగి గ్రామ పంచాయతీ సెక్రటరిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. వీరిని నరికి చంపిన మావోయిస్టులు సంఘటన స్థలంలో రెండు లేఖలు వదిలి వెళ్లారు. ఈ లేఖలు వెంకటాపురం వాజేడు ఏరియా కార్యదర్శి శాంత పేరుతో ఉన్నాయి. మృతుడు రమేష్ పేరూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ



పోలీస్ ఇన్ఫార్మర్ గా మారడని పక్కనే ఉన్న చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కూడా మావోయిస్టుల కదలికలు పసిగట్టి పోలీసులకు సమాచారం ఇచ్చే వాడని లేఖలో ఆరోపించారు. SIB డైరెక్షన్ మేరకు ఛత్తీస్‌ఘడ్ తెలంగాణా సరిహద్దులోని లంకపల్లి, జన్నప్ప,ఊట్ల,శ్యామల దొడ్డి, వాయిపేట గ్రామాల్లో స్నేహితులను ఏర్పాటు చేసుకొని మావోయిస్టుల సమాచారం సేకరిస్తున్నాడని



లేఖ లో పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన పలు ఘాతుకాలకు పంచాయితీ కార్యదర్శి రమేష్ కారణమని లేఖలో పేర్కొన్నారు. వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఈక అర్జున్ చేపలవేట పేరుతో అడవికి వచ్చి మావోయిస్టుల డెన్నులను పసిగట్టి పోలీసులకు సమాచారం అందిస్తున్నాడని ఆరోపించారు. వీరిద్దరూ పద్ధతి మార్చుకోక పోవడంతో హతమార్చమని లేఖలో పేర్కొన్నారు..

## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

(మొదటి పేజీ తరువాయి)

పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచాల్సిన అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులూం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు. కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజ్ పథ్ పేరు కర్తవ్యపథ్ మారిందన్నారు. దర్బార్ హాల్ పేరు.. గణతంత్ర మండప్ గా మార్చామన్నారు. ఇది బానిసత్వ ఆలోచనలను తొలగించే దిశగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారన్నారు. కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదని, ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. ఐకమత్యం, సమరసతే మన సభ్యత.. మన భవిష్యత్తు అన్నారు. ఈ దిశగా మనమంతా కలిసి పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. లోక్ మంథన్ కార్యక్రమం అనంతరం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుగు ప్రయాణం అయ్యారు. నేటితో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన ముగింది.

# రేవంత్ రెడ్డి తలకాయ లేని ముఖ్యమంత్రి

- అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటైనది
- గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాయి
- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్, రేవంత్ క్షమాపణ చెప్పాలి
- మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలంటున్న రైతులు
- రైతులందరూ కళ్ళల్లో నీళ్లు పెట్టుకుని బాధపడుతున్నారు
- మార్పు మార్పు అని ఊదరగొట్టింది కాంగ్రెస్ పార్టీ
- ఏం మార్పు వచ్చింది? .. అన్ని పథకాలు బంద్
- మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

/హైదరాబాద్, నవంబర్22: హైదరాబాద్‌కు మూడు దిక్కుల సముద్రం ఉందని చెప్పిన తలకాయ లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడడం.. అబద్దాలు చెప్పడం ముఖ్యమంత్రికి అలవాటు అయిపోయిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. గ్యారెంటీలు అమలు చేయనందుకు ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి. కరోనా కష్టకాలంలో కూడా మంత్రుల ఎమ్మెల్యేల జీతాలు బందు పెట్టి రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. రూ. 15000 రైతుబంధు ఇస్తామని చెప్పి ఉన్న రూ. 10000 కూడా ఎగ్గొట్టిండు రేవంత్ రెడ్డి. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం. ప్రతిపక్షాల గొంతు నొక్కడం వంటివి చేస్తున్నాడు. ఇగురం లేనోడు వ్యవసాయం చేస్తే వడ్లు వాగులో గడ్డి గాళ్ళలో కొట్టుకుపోయింది అంట. ఈ రేవంత్ రెడ్డి పాలన ఇట్లనే ఉన్నది. అందుకే నువ్వు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అదానీ గురించి ఢిల్లీ కాంగ్రెస్ ఒక మాట గల్లీ కాంగ్రెస్ ఒక్క మాట. రాహుల్ గాంధీ ఏమో అదానీని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాడు. అదానీ నుండి రూ. 100 కోట్ల చెక్కు తీసుకున్న రేవంత్ రెడ్డిని ఏం చేయాలో రాహుల్ గాంధీ చెప్పాలి. అంతర్గత ఒప్పందాలతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తున్నది. కేసీఆర్ ఉన్నప్పుడు అదానీ అనేవాడు తెలంగాణకు రాగలిగాడా? ఒక రూపాయి అయినా తెలంగాణలో పెట్టుబడి పెట్టగలిగాడా? అవినీతి ఆరోపణలతో అమెరికాలో అదానీని అరెస్టు చేయాలని చూస్తున్నారు. అలాంటి అదానీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుంది రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేశారు. కళ్యాణ లక్ష్మి ఎన్నికల్లో హామీ ఇవ్వకుండా అమలు చేసి చూపించాడు కేసీఆర్. లక్ష రూపాయలు ఆడబిడ్డ పెళ్లికి అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. గత 11 నెలల్లో తెలంగాణలో 6 లక్షల పెళ్లిళ్లు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఆరు లక్షల తులాల బంగారం బాకీ పడింది. బస్సు తప్ప అంత తుస్సే. బస్సు సర్వీసులు తగ్గించి ఆడబిడ్డలను ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు సగానికి సగం పత్తి ధర పడిపోయింది? ఇది దళారుల దోపిడీ వల్లే. రూ.7,520 మద్దతు ధరను పత్తి రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు




పేర్కొన్నారు.రైతులకు కనీసం రూ.500 బోనస్ ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నాం. దళారులు రూ.6,500కు పత్తి కొనుగోలు చేసి, సీసీఐ కేంద్రాలకు రూ.7,500కు అమ్ముతున్నారు. మిర్చి రైతు లను కూడా ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసింది. గత సంవత్సరం రూ.23,000 మద్దతు ధర వస్తే, ఈసారి రూ.13,000 కూడా రావడం లేదు. మాయమాటలు చెప్పి రైతులను నట్టేట ముంచడం మంచిది కాదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా అన్ని రకాల పంటలకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. పత్తిని రూ.7,500కు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు తెలిపారు.

## అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం
- ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన
- నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత
- అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు

హైదరాబాద్, నవంబర్22: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌దేనని కూడా స్పష్టం చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరపున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న



దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచార్యులు దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పారటీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్‌కు సింగిల్ బెంచ్ ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్ చేశారు. అసెంబ్లీ కార్యదర్శి రిట్ అప్పీల్‌పై హైకోర్టు తీర్పు ప్రకటించింది. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు డివిజన్ బెంజ్ స్పష్టం చేసింది.

## రైతుల భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు వద్దు

● సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

/హైదరాబాద్, నవంబర్22:రైతుల పంటలు పండించే భూముల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేయడాన్ని సీపీఐ వ్యతిరేకిస్తుంది. గిరిజనుల భూములు వారికే ప్రభుత్వం అప్పగించి ఫార్మాసిటీని జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లాకేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. లగచర్ల ఫార్మాసిటీని ఫోర్త్ సిటీగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రూ.2 లక్షల పైన పంట రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని, వీటిపై ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలని పార్టీ క్యాడర్‌కు ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఏం చేసిందని, మరో నాలుగేండ్లలో ఏమి చేస్తారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఈనెల 24 న గజ్వేల్ లో జరుగు టీజియూ ఈఈయూ డివిజన్ మహాసభను జయప్రదం చేయండి



**మన ప్రజా ప్రతినిధి కొండపాక/కుకునూరు పల్లి మండల్..** తిమ్మారెడ్డి పల్లి సబ్ స్టేషన్ లో కొండపాక సెక్షన్, కుకునూర్ పల్లి సెక్షన్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం జిల్లా నాయకులు గాజులపాటి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, టీజీఎస్పీడిసిఎల్ అధ్యక్షులు సింగిరెడ్డి చంద్ర రెడ్డి హాజరై మాట్లాడుతు, ఈ నెల 24 న డివిజన్ స్థాయి ఎంప్లాయిస్ మహాసభ గజ్వేల్ ల్లో నిర్వహించబోతున్నామని, ఈ సభకు కార్మికులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తులో వాటి పరిష్కారాలకై కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు ప్రతి కార్మికుడు ఈ సభలో పాల్గొని ఐక్యతను చాటి ఎందుకు కృషి చేయాలని కోరాడు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుంటిపల్లి సధాకర్ , డివిజన్ నాయకులు రాజేందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా మీడియా కమిటీ కో చైర్మన్ గా తాటిపల్లి నరసింహస్వామి




**మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహా సభ జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన బుస్స దశరథమ్ నూతన జిల్లా మీడియా కమిటి సభ్యుల ఎంపిక ఏర్పాటు చెయ్యడం జరిగింది. ప్రస్తుతం మీడియాలో వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తున్న వేములవాడ పట్టణానికి చెందిన తాటిపల్లి నరసింహస్వామిని జిల్లా కమిటీ విభాగంలో మీడియా కమిటీ కో చైర్మన్ గా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ లు, పట్టణ కమిటీ మెంబర్ లు అధ్యక్ష, ఉపాధ్యక్షులు పాల్గొనడం జరిగింది. జిల్లా మీడియా కమిటీ కు చైర్మన్ గా నియామక ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షులకు తాటిపల్లి నరసింహస్వామి ధన్యవాదాలు తెలుపుతూ తన ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్క ఆర్య సోదర, సోదరీమణులకు పేరుపేరునా అభినందనలు తెలియజేస్తూ ఆర్యవైశ్య సంఘానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని సంఘ సభ్యులు కోరిన విధంగా సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దడానికి మీడియా పరంగా ఎలాంటి ఆపద వచ్చిన తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ మీడియా పరంగా సహాయం అందించడంతోపాటు తానున్నానని భరోసా కల్పించి ఆర్యవైశ్య సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని నింపుతానని ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. తన ఎంపిక చేసినందుకు ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

### భార్యకు తీవ్ర గాయాలు



**మన ప్రజాప్రతిని తిరుమలగిరి నవంబర్ 21** గురువారం రాత్రి 7. 30 నిమిషాలకు బైకుపై శుభకార్యానికి వెళుతుండగా మార్గ మధ్యలో ఆగి ఉన్న లారీని ఢీ కొట్టడం జరిగింది సూర్యాపేట జనగామ జాతీయ రహదారిపై మొండ్రాయి దగ్గర దుబ్బ తండా పరిధిలో జరిగింది మీరు తాటిపాముల గ్రామవాసులు భర్త భార్య వనమాల వెంకటేశ్వర్లు వాణి వెంకటేశ్వర్లు సంఘటన స్థలంలో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది వాని పరిస్థితి విషమంగానే ఉన్నది ఆమెను 108 వాహనంలో జరిగింది ఏమైనా జనగామ ఏరియా హాస్పిటల్ లో చికిత్స చేయడం జరిగింది అక్కడినుండి ప్రైవేటు అంబులెన్స్ లో యశోద హాస్పిటల్కు తరలించడం జరిగింది ఈమె తలకు బలమైన గాయం కావడం జరిగింది పరిస్థితి విషమంగానే ఉంది

## చేయూత ఆధ్వర్యంలో ఎక్సమ్ మెటీరియల్ పంపిణీ







**22/11/2024. మనప్రజాప్రతినిధి//రేణిగుంట మండలం..),** రేణిగుంట పాత చెక్పోస్ట్ ప్రాంతంలోని ఆర్.సి.యం హైస్కూల్లో శుక్రవారం సాయంత్రం చేయూత సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు డి ఎం ప్రత్యూష ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ను సర్పంచ్ నగేష్, ఆషా సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి సంవత్సరం పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.ప్రత్యూష మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో నే ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. పరీక్షల్లో బాగా రాసి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిబాబు, సంస్థ కార్యదర్శి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సౌరి,బిందు,కవిత తదితరులు పాల్గొన్నారు.

## విద్య నేర్పిన గురువు చేత గణ సన్మానం



**22/11/2024.ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం.** జిల్లా పరిషత్ పాఠశాల పల్లం ప్రధానోపాధ్యాయులు టి ఆనంద్ .రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి. నారా చంద్రబాబునాయుడు మరియు విద్యాశాఖామంత్రి నారా లోకేష్. చేతులమీదుగా అందుకున్న సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ కమిటీ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్. పాల్గొన్నారు, డీఈఓ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో మౌలిక వసతులు పెంపొందించుటకు విశేషమైన కృషి చేశారని, ఆనంద్ పనిచేసే పాఠశాలల్లో పేద విద్యార్థులు చదువుకోవడానికి కావలసినటువంటి మౌలిక వసతులు సమకూర్చి రాష్ట్రస్థాయిలో ఉత్తమమైన ప్రధానోపాధ్యాయులుగా ఎంపికవడం గర్వకారణంగా భావిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ చదువు నేర్పిన ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణ స్వామి నాగలాపురం ఎం ఈ ఓ జనార్దన్ రాజు , శ్రీకాళహస్తి మాజీ మునిసిపల్ చైర్మన్ తీగల చంద్రశేఖర్, ఎల్లంపాడు ప్రధానోపాధ్యాయురాలు రేణుక .పల్లం పాఠశాల పూర్వ విద్యాకమిటీ చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు. గూడూరు కుమార్. పాల్గొన్నారు.

## తప్పుచేసి అడ్డంగా దొరికారు కాబట్టే సారీలు, రాజకీయ సన్యాసాలు అంటున్నారు : మంత్రి లోకేశ్



**22/11/2024. ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా.** ఏపీలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం అసెంబ్లీ లాబీలో మీడియాతో మంత్రి నారా లోకేశ్ చిట్ చాట్ లో మాట్లాడారు.గత ఐదేళ్ళ తెలుగుదేశం శ్రేణులను పోలీసులు అక్రమ కేసులతో ఎంత వేధించినా కార్యకర్తలు ధైర్యంగా నిలబడ్డారు. వైసీపీ అసభ్య పోస్టులపై ఇప్పుడు పోలీసులు చిన్ననోటీసులు ఇస్తున్నా ఆ పార్టీ నేతలు రాజకీయ సన్యాసం అంటున్నారు. నాడు తెలుగుదేశం శ్రేణులు తప్పుచేయలేదు కాబట్టే అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటూ పోరాటం చేశారు. వైసీపీ శ్రేణులు తప్పు చేసి అడ్డంగా దొరికారు కాబట్టే సారీలు, రాజకీయ సన్యాసాలు అంటున్నారని లోకేశ్ వ్యాఖ్యానించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదలదు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని లోకేశ్ చెప్పారు.జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు కమిటీల ఓటింగ్ కు వస్తున్నారా? అని పక్కనే ఉన్న టీడీపీ ఎమ్మెల్యేలను లోకేశ్ అడిగారు.. లేదని వారు సమాదానం చెప్పడంతో.. బలం లేనప్పుడు పోటీ ఎందుకు పెట్టాలి? ఓటింగ్ కు రావాలా వద్దా అనే మీమాంసలో ఎందుకు పడాలి? అంటూ లోకేశ్ అన్నారు. అనంతరం నియోజకవర్గాల్లో వచ్చిన ఓట్లుపై ఎమ్మెల్యేలతో లోకేశ్ చర్చించారు. ప్రజలు ఎక్కువ ఓట్లు వేసి గెలిపించారంటే.. వారి ఆశలు కూడా ఎక్కువగానే ఉన్నాయనే విషయం మర్చిపోకూడదు. జాగ్రత్తగా పని చేయమని బాధ్యతనిస్తూ ఎక్కువ ఓట్లతో మనల్ని ప్రజలు గెలిపించారని మర్చిపోవద్దని ఎమ్మెల్యేలకు లోకేశ్ సూచించారు. ఎమ్మెల్యేల వినతులపై స్వయంగా లోకేశ్ స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. ఎమ్మెల్యే తనకు ఇచ్చిన ప్రతీ వినతిపత్రంలో ఎన్ని పరిష్కారమయ్యాయి, కాకుంటే అందుకు గల కారణాలు వివరిస్తూ లోకేశ్ స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. కేంద్ర మంత్రులకు వినతిపత్రం ఇస్తే వారు సమాధానం ఇస్తున్న విధానాన్ని ఇక్కడా అమలు చేస్తున్నామని, రానున్న రోజుల్లో ఈ విధానాన్ని మరింత పటిష్టం చేస్తామని లోకేశ్ చెప్పారు.స్కూళ్ల సమయం పెంపుపై భిన్నాభిప్రాయాలు వస్తున్నాయని లోకేశ్ దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు. తనకూ ఈ అంశంపై ఫీడ్ బ్యాక్ వచ్చిందని, పైలట్ ప్రాజెక్టుగా మాత్రమే దీనిని ప్రస్తుతం అమలు చేస్తున్నామని లోకేశ్ చెప్పారు. ప్రస్తుతం వస్తున్న ఫీడ్ బ్యాక్ కు తగ్గట్లు నిర్ణయాన్ని మార్చుకుంటామని, విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం పెంచేలా స్పోర్ట్స్ యాక్టివిటీస్ పెంచుతామని లోకేశ్ పేర్కొన్నారు.

## ఐదోసారి ముఖ్యమంత్రిగా వస్తా.. చంద్రబాబు కీలక వ్యాఖ్యలు...



**22/11/2024.ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా.** ఆంధ్రప్రదేశ్అసెంబ్లీ సమావేశాలు దాదాపు 10 రోజుల నుంచి జరుగుతున్న విషయం తెలిసిందే. ఇవాళ చివరి రోజు సీఎం చంద్రబాబు పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు మంచి చేస్తే మళ్లీ మళ్లీ గెలిపిస్తారని పేర్కొన్నారు.ఐదోసారి ముఖ్యమంత్రిగా వస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం చంద్రబాబు 4.0ను చూస్తున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రజలు కూడా ఇందుకు సహకరించాలన్నారు. కొన్ని రాష్ట్రాల్లో 30 ఏళ్లుగా ఒకే పార్టీ పాలిస్తోంది. ఇక్కడ కూడా అదే రకమైన పాలన ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. డిసెంబర్ లో అమరావతి పనులను ప్రారంభించి మూడేళ్లలో రాజధానికి ఓ రూపం తీసుకొస్తామని తెలిపారు సీఎం చంద్రబాబు. ముఖ్యంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆలిండియా ఆఫీసర్ల క్వార్టర్స్, గ్రూప్–డి, గ్రూప్ –బి 9 నెలల్లో గెజిటెడ్ ఆఫీసర్ల క్వార్టర్లు, ఎన్జీవో, ఆలిండియా సర్వీసెస్ భవనాలు పూర్తి అవుతాయని వెల్లడించారు. డిసెంబర్ నుంచి గేర్ మారుస్తానని.. మీరు నాతో పని చేయాలన్నారు. అమరావతి ఇప్పటివరకు పూర్తయితే.. సంవత్సరానికి రూ.10వేల నుంచి రూ.15వేల కోట్లు వచ్చేవి అన్నారు చంద్రబాబు.

## శ్రీకాళహస్తి మున్సిపల్ ఆఫీస్ దగ్గర... ధర్నా చేపట్టిన వీధి వ్యాపారులు.....



**22/11/2024. ప్రజా ప్రతినిధి శ్రీకాళహస్తి.** విక్రయదారులకు వెండింగ్ జోన్ ఏర్పాటు చేయాలి. – వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ డిమాండ్. శ్రీకాళహస్తి : కూరగాయల మార్కెట్ పరిధిలో గత 30 సంవత్సరాలుగా వ్యాపారం చేస్తున్న వ్యాపారులను తొలగించడం దారుణమని, వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వైయస్ మణి డిమాండ్ చేశారు.శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వీధి వ్యాపారులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై యస్ మణి పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు వ్యాపారులను తొలగించామని చెబుతున్న మున్సిపల్ అధికారులకు అదే హైకోర్టు వారందరికీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆర్డర్ కాపీలో తెలియజేయలేదని ప్రశ్నించారు. అధికారులు ఇచ్చిన నోటీసులో ఆర్టీసీ బస్టాండ్ నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళు రహదారిలో గల అన్నా క్యాంటీన్ కు పడమర వైపున , ఆర్టీసీ బస్టాండ్ కాంపౌండ్ గోడ వరకు గల రోడ్డు మార్జిన్ నందు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు తెలియజేశారు. వ్యాపారులకు కావలసిన అన్ని వసతులు కూడా అక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు ఇచ్చిన నోటీసు నందు తెలియజేయడం జరిగింది. అయితే అధికారుల చెప్పిన ప్రదేశంలో ఏ ఒక్క వసతి కూడా లేదని కేవలం పేపర్ పై రాసిన రాతలకు మాత్రమే పరిమితమయ్యాయన్నారు. హైకోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా వ్యాపారులపై జులుం ప్రదర్శించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యాపారులకు ఎక్కడైతే నూతనంగా స్థలాలు ఏర్పాటు చేస్తున్నారో అక్కడ వసతులు కల్పించే అంతవరకు ప్రస్తుతం వ్యాపారం చేస్తున్న ప్రదేశంలోనే వారికి వ్యాపార అనుమతులు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో వ్యాపారులందరూ కోర్టును ఆశ్రయిస్తామని అధికారులకు తెలియజేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి గోపి, వీధి వ్యాపార సంఘం నాయకులు జనార్ధన్, అబ్దుల్ లతీఫ్, రజిని, మణి , కన్నయ్య, మోహన్, రమేష్, రాజేంద్ర, సుబ్రమణ్యం, పరమేశ్వరి, కస్తూరి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ అదాని అవినీతిని జెపిసి ద్వారా విచారణ జరిపి నిగ్గుతేల్చాలి : ఎస్.ఐ.ఆర్.జి.వై.ఎఫ్ నేత చీళ్ళ



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 22.** గౌతమ్ అదా నీపై అమెరికాలో కేసు నమోదు అయిందని ఆంధ్ర ప్రదేశ్ సహా ఆరు రాష్ట్రాలలో తమ సౌర విద్యుత్తును కొనుగోలు చేయు నిమిత్తము వేలకోట్ల రూపాయల లంచాలు ఇచ్చినారనే వార్తల నేపథ్యంలో తక్షణమే ప్రధాని మోదీ పార్లమెంటులో అదానీ పై తమ వైఖరి ఏమిటో స్పష్టం చేసి ,జె పి సి (జాయింట్ పార్లమెంటరీ కమిటీ) వేసి విచారణ జరిపించాలని సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ అధ్యక్షుడు చీళ్ళ నాగేశ్వరరావు ,పసల ఏడుకొండలు ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు .అవినీతి సొమ్ము అడ్డగోలుగా పోతుందనేది షేర్ల పతనం తెలియజేస్తుందని, ఆర్థిక నేరగాళ్లు దేశానికే కాదు యావత్ ప్రపంచానికే పెను ప్రమాదం అని ,పెద్ద సవాల్ గా మారారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అవినీతిపరుల భారతం పడతానని మోడీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారని ,అది ఎప్పటికీ నెరవేరుతుందో ఏమో వేచి చూద్దామని అన్నారు....

## యువత మాధక ద్రవ్యాలను విడనాడి సమాజాభివృద్ధికి నడుం బిగించాలి

### నేర పూరిత చర్యల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి:వేముల వెంకటేశ్వర్లు




**చిలుకూరు: (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )**మాదకద్రవ్యాలను విడనాడి సమాజాభివృద్ధికి యువత నడుంబిగించాలని తెర సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు అధ్యాపకులు వేముల వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) సూర్యాపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో " డ్రగ్స్ – మత్తు పదార్థాల నిర్మూలన మరియు సమాజ అభివృద్ధిలో నేటి యువత పాత్ర అనే అంశంపై చిలుకూరు మండల కేంద్రంలోని కవిత జూనియర్ కళాశాలలో నిర్వహించిన సదస్సుకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెర సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం యువత చెడు వ్యసనాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక అంశాలపై విద్యార్థులు, యువత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. తద్వారా నేరపూరిత అలవాట్లకు దూరం కావచ్చన్నారు. గంజాయి, కొకైన్ తదితర లాంటి నిషేధిత డ్రగ్స్ కు 15 నుండి 25 సంవత్సరాల లోపు విద్యార్థులు ఆకర్షితులు అవుతున్నారని, ఈ విధానాలు రాష్ట్ర అభివృద్ధికి విఘాతం కల్గిస్తాయని ఆయన అన్నారు. సమాజ మార్పు కోసం ఇటువంటి కార్యకమాలను నిర్వహిసస్తూ యువతను చైతన్య పరుస్తున్న ఏఐవైఎఫ్ బృందాన్ని వారు అభినందించారు. %ూౕఖీ% రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో యువశక్తి అధికమన్నారు, కానీ యువత కు మౌళికంగా అవసరమైన ఉపాధి కల్పన చేయకపోతే దేశ ప్రగతి ఏ విధంగా సాధ్యమో పాలకులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. యువతను బూర్జువా రాజకీయ పార్టీలు కీలు బొమ్మలుగా మార్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యానికి, వ్యసనాలకు యువతను బానిసలుగా చేసి సమస్యలపై గళమేత్తే పటిమను దూరం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో మాదక ద్రవ్యాలను సమూలంగా నిర్మూలించేలా యువతను చైతన్య పరుస్తామన్నారు. యువజన సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలకరాజు శ్రీనివాస్, చేపూరి కొండల్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడెల్లి శ్రీకాంత్ అనంతుల రాము కడారు మధు జక్కుల సందీప్ లింగరాజు బూర సైదులు వీరయ్య భరత్ బాల బోయిన మహేష్ శ్యాంసుందర్ ఫయాజ్ కళాశాల కరస్పాండెంట్ మాదాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన 'జాగృతి యాత్ర' బృందం...

### – ఔత్సాహక పారిశ్రామికవేత్తలకు శ్రీసిటీ స్ఫూర్తిదాయకమంటూ ప్రశంస...








**22/11/2024. ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా.**జాగృతి యాత్రా బృందానికి చెందిన 530 మంది సభ్యులు గురువారం సాయంత్రం శ్రీసిటీ సందర్శించారు. ఔత్సాహక పారిశ్రామికవేత్తలను తయారుచేసే లక్ష్యంతో ముంబై కి చెందిన జాగృ తి సేవా సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ ఏటా చేపట్టే ఈ జాగృతి యాత్ర, ప్రత్యేక రైలు ప్రయాణం ద్వారా దేశమంతా పర్యటించి, వివిధ రంగాలలో ఆదర్శవంతులను (రోల్ మోడల్లు) కలుసుకుని వారితో సంభాషించడం ద్వారా యాత్రికులలో స్ఫూర్తి నింపుతుంది. శ్రీసిటీని సందర్శించిన బృం దంలో అమెరికా, యూరోప్ కు చెందిన 13 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా తాము రోల్ మోడల్ గా ఎంచుకున్న డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో పరస్పర చర్చా కార్యక్రమంలో జాగృతి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, శ్రీసిటీని ప్రపంచ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్న సమయంలో తాను ఎదుర్కొన్న సవాళ్లు, అనుభవాలను వివరించారు. శ్రీసిటీ ప్రత్యేకతల గురించి ప్రస్తావిస్తూ, ప్రపంచ తయారీ కేంద్రంగా ఎదగాలన్న భారతదేశ ఆశయానికి ఊతమిస్తూ, భారీ ఉద్యోగాల కల్పనతో అత్యంత అనుకూల వ్యాపార నగరాల్లో ఒకటిగా రూపుదిద్దుకున్న శ్రీసిటీ, ప్రస్తుతం 30 దేశాలకు చెందిన 220 పైగా కంపెనీలకు నిలయంగా మారిందన్నారు. ప్రధాని 'వికసిత భారత్' దార్శినికత మేరకు 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' చొరవకు ప్రతిబింబంగా ఇది నిలుస్తుందన్నారు. 65 వేల మంది ఉద్యోగులు (వారిలో సగానికి పైగా మహిళలు), ట్రిపుల్ ఐటీ, క్రియా విశ్వవిద్యాలయం వంటి సంస్థలతో, పరిశ్రమకు విద్యను అనుసంధానం చేసి సరికొత్త పారిశ్రామిక నగరానికి చిహ్నంగా మారిందన్నారు. ఇక్కడి అత్యాధునిక మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక వసతులు, నైపుణ్యాభివృద్ధి వంటి పలు కార్యక్రమాలు శ్రీసిటీని, స్థిరమైన వృద్ధి, సామాజిక ఆర్థిక పురోగతికి ఒక నమూనాగా మార్చిందని పేర్కొన్నారు. ఏసీల తయారీకి సంబంధించి శ్రీసిటీ ప్రత్యేకతను ప్రస్తావిస్తూ, ప్రముఖ ఏసీ తయారీ పరిశ్రమలు, అనుబంధ సంస్థల ఏర్పాటుతో దేశంలోని సగానికిపైగా ఎయిర్ కండిషనర్ల ఉత్పత్తికి మరియు దేశంలోని 80 శాతం ఏసీ ఎగుమతులకు శ్రీసిటీ సామర్థ్యం కలిగివుందన్నారు. జాగృతి యాత్ర వరుసగా ఏడవ సారి సందర్శనకు రావడం తాము అత్యంత గౌరవప్రదంగా భావిస్తున్నామన్న ఆయన, ఆశించిన మంచి భవిష్యత్తు పొందాలంటూ యాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

పర్యటనలో భాగంగా శ్రీసిటీ పరిసరాలను వీక్షించడంతో పాటు డైకిన్, హావెల్స్, ఈ–ప్యాక్, బాల్ కార్పొరేషన్, థెర్మాక్స్, మెక్ విన్, జడ్ టి టి, ఎంఎండి, ఏఎల్ఎఫ్ ఇండియా, బెర్జిన్ పైప్స్, ఆర్ ఎస్ బి ట్రాన్స్మిషన్స్, బ్రేక్స్ ఇండియా పరిశ్రమలను సందర్శించారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, వ్యాపారానుకూల వాతావరణం, స్థిరమైన పర్యావరణ వ్యవస్థ, ఉపాధి, ఉత్పత్తి సామర్థ్యం అద్భుతమంటూ ఈ సందర్భంగా వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్ ఐ డి బి ఐ సహకారంతో మొదలైన జాగృతి యాత్ర, పారిశ్రామికవేత్తలను పెంపొందించే ఒక మార్గదర్శక ఉద్యమంగా మారింది. టైర్ 2, టైర్ 3 ప్రాంతాలకు చెందిన యువతను లక్ష్యంగా ఎంచుకుని, బలమైన వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థ నిర్మాణంలో భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లకు ఈ యాత్ర తగు పరిష్కారాలను అందిస్తోంది. 2008లో ప్రారంభమై, ఇప్పటివరకు 8,000 మంది యువ భారతీయులను ఇది ప్రభావితం చేసింది.

# సత్తుపల్లి పట్టణంలో జోరుగా సిపిఐ (ఎం) పార్టీ సభ్యత్వ నమోదు



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 22.** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని బైపాస్ రోడ్డు సిపిఐ పార్టీ శాఖ ఆధ్వర్యంలో 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతోంది.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ నరసింహారావు , దండు ఆదినారాయణ ,నిమ్మటూరి రామకృష్ణ ,తడకమల్ల యోబు పాల్గొనడం జరిగింది.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా**భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంకొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూలీ లైన్లో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఈరోజు కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూలీ లైన్ లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 250 ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 16 వాహనాలను సీజ్ చేయడం జరిగింది.అదే విధంగా 11 వాహనాలకు 2400/- రూపాయల జరిమానా విధించడం జరిగింది.ఇద్దరు బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి సుమారుగా 14,000/- ల రూపాయల మద్యం బాటిల్లను సీజ్ చేయడం జరిగింది. అనంతరం కూలీ లైన్ కాలనీ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక మరియు సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.మట్కా,జూదం,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.ఇట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా శిక్షణను పూర్తి

**-149 మంది ఎస్సీటీపీసి కానిస్టేబుళ్ళులి**
**-ప్రజలకు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలి**
**-సమాజం పట్ల విశ్వసనీయత పెంపొందించేలా ప్రజాసేవకు అంకితం కావలి**
**-నీతి నిజాయితీలతో విధులను నిర్వర్తించాలిలి**
**-చట్టాన్ని ఉల్లంఘించకుండా రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ విధులను నిర్వర్తించాలి.**
**పోలీసు సేవలో ప్రతి ఒక్కరూ అంతర్భాగమే, పోలీసు వ్యవస్థలో విజయం సాధించాలంటే కుటుంబ సభ్యుల సహకారం తప్పనిసరి జిల్లా ఎస్.పి.ఉదయ్ కుమార్ రెడ్డి**





**మెదక్ జిల్లా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక జీ నర్సింలు** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లా నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 149 మంది ఇందులో 52 మంది సివిల్ కానిస్టేబుళ్లు, 26 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 56 మంది సాయుధ ధళ కానిస్టేబుళ్లు, 15 మంది సాయుధ ధళ మహిళా కానిస్టేబుళ్లు, వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని ఈ రోజు జిల్లాకు రావడం జరిగిందని అన్నారు. సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం ఉన్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు ఈ రోజు నుండి పోలీస్ శాఖలో పూర్తి భాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు. అప్పగించిన భాధ్యతలు సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాల ముఖ్యమని అన్నారు. అదే విధంగా అవినీతి ఆరోపణలు లేకుండా, ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే ప్రజలు అదరిస్తారని అన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. ఈ ట్రైనింగ్ అనంతరం కూడా రోజు వ్యాయామం చేసి ఫిట్ గా ఉండాలన్నారు. పోలీసు శాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని ట్రైనీ కానిస్టేబుల్స్ కు సూచించారు. పట్టుదలతో శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ , కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలని. పోలీసింగ్ కు ముఖ్యమైనది క్రమశిక్షణ అంతే కాకుండా పోలీస్ అంటేనే త్యాగనిరతి అని మీరు సమాజంలో నేరాలు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్. ఎస్. మహేందర్, సాయుధ ధళ డిఎస్పీ. రంగ నాయక్, ఏ.ఓ శ్రీమతి మణి సూపరింటెండెంట్. వలియా నాయక్,ఆర్.ఐ. శైలేందర్. అల్తాఫ్, ఆర్. ఎస్.ఐ లు నరేష్ మహిపాల్ మరియు మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగను చాకచక్యంగా పట్టుకున్న తిరుపతి పోలీసులు



**22/11/2024.ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా.** విలాసవంతమైన జీవితము స్టార్ హోటేల్స్ లో ఎంజాయ్ సుమారు 18 కేసులు వివిధ స్టేషన్లో ఉన్నాయి 6 లక్షల రూపాయలు, స్క్రూ డ్రైవర్ స్వాధీనం

తిరుపతి జిల్లా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసు స్టేషన్ నందు 15వ తారీఖున వెస్టన్ యూనియన్ మనీ ట్రాన్స్ఫర్ ఆఫిస్ య్నొక్క యజమాని సురేష్ కుమార్ శెట్టి ఫిర్యాదు మేరకు తన ఆఫీసులో క్యాష్ కౌంటర్ టేబల్ పై ఉంచిన 8,00,000 రూపయులు గుర్తు తెలియని వ్యక్తి భోజనం టైం లో దొంగలించుకొని పోయినాడు అని ఫిర్యాదు చేశారు.తిరుపతి జిల్లా ఎస్పి ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు,తిరుపతి సిసిఎస్ అడిషనల్ ఎస్పీ నాగభూషణరావు గారి పర్యవేక్షణలో, తిరుపతి సిసిఎస్ డిఎస్పీ రమణ కుమార్, అధ్వర్యంలో ఇన్స్పెక్టర్లు జి.ప్రకాష్ కుమార్, చిన్న పెద్దయ్య, సబ్-ఇన్స్పెక్టర్ శుభస్ నాయక్ ,సిసిఎస్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి,పాత నేరస్తుల కదలికల పైన నిఘా పెట్టినారు, 22వ తారీఖున ఉదయం 10 గంటలకు తిరుపతి పాత రేణిగుంట రోడ్డు, శ్రీ సాయి నిర్మలా కళ్యాణ మండపం వద్ద అంతర్ రాష్ట్రముద్దాయిని అరెస్టు చేసి, అతని నుండి 6,00,000 రూపయులు నగదు,నేరం చేయడానికి ఉపయోగించిన స్క్రూ డ్రైవరు ను స్వాదినం చేసుకోవడం జరిగింది.పోలీసుల కథనం వరకు ముద్దాయి అప్పల నాయుడు(29) చెడు అలవాట్లుకు అలవాటు పడి, చదువు మానేసి తనకు 16 సం.లు వయస్సు నుండి దొంగతనలు చేయడం మొదలుపెట్టినాడు. ఇలా దొంగతనలు చేస్తూ విలాసవంతమైన జీవితము స్టార్ హోటేల్స్ లో దిగి, విమాన ప్రయాణములు చేస్తాడు. ఇతనిపై చాలాసార్లు సింగరాయకొండ పోలీసు స్టేషన్ కేసులలో, ఒంగోలు టౌన్ మరియు తాలూకా పోలీసు స్టేషన్ కేసులలో, కందుకూరు పోలీసు స్టేషన్ కేసులలో, టంగుటూరు పోలీసు స్టేషన్ కేసులలో, తెలంగాణ రాష్ట్రం ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ కేసులలో ,విశాఖపట్నంసిటి లోని అరిలోవ, మువ్వల వాణి పాలెం కాలనీ, గాజువాక, ద్వారకా పోలీసు స్టేషన్ కేసులలో జైల్ కు వెళ్ళడం జరిగింది. ముద్దాయి పై వివిధ పోలీసు స్టేషన్ నందు మొత్తం 18 కేసులు ఉన్నాయి. ముద్దాయి దొంగతనలు చేయడానికి మధ్యహనం సమయంలో అనగా సుమారు 12.30 గంటల నుండి 3.30 గంటల మధ్యలో అతని వద్ద ఉన్న డూప్లికేట్ కీ లేదా స్క్రూ డ్రైవర్ ను ఉపయోగించి దొంగతనలు చేస్తాడు అని మీడియా సమావేశంలో తెలిపారు.ఈ కేసులో ప్రతిభ కనబరిచిన తిరుపతి సిసిఎస్ ఇన్స్పెక్టర్ జి.ప్రకాష్ కుమార్, సబ్- ఇన్స్పెక్టర్ శుభన్ నాయక్, క్లైమ్ పార్టీ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్లు అయిన రవి కుమార్, మురళి, రమేశ్,గోపి కృష్ణ, వినాయక, రాజశేఖర్, కానిస్టేబుల్ అయిన నాగరాజు, మోహన్, ప్రసాద్ లను తిరుపతి జిల్లా ఎస్పి అభినందించి వారికి నగదు రివార్డ్ లు ఇవ్వడము జరిగింది.

# మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

## -యూత్ కాంగ్రెస్ నాయకులు వేముల గోపినాథ్



**మనప్రజాప్రతినిధి// తుంగతుర్తి నియోజకవర్గం** నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 23 న శనివారం ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులు వేముల గోపినాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం గోపినాథ్ మీడియాకు ఓ ప్రకటన లో వెల్లడించారు.ఎస్సి ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని, అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చిందని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సి వర్గీకరణను చేయాలని ,కాలయాపన చేయడంతో మాదిగలకు అన్యాయం జరుగుతుందని, త్వరగా ఎస్సి ఏబిసిడి వర్గీకరణ రాష్ట్రంలో చేపట్టాలన్నారు. రాజకీయాలకతీతంగా మాదిగలు, ఎస్సి వర్గీకరణ కి మద్దతు తెలిపే అన్ని వర్గాల ప్రజలు నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి శనివారం పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు.

# గ్రామ పంచాయతీ విధులు పక్కాగా జరిగేలా చూడాలి





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా** ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజనిబంధనల ప్రకారం నూతన భవన నిర్మాణాల అనుమతులు జారీపారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలిలి
100 శాతం లక్ష్యాల మేరకు పన్ను వసూలు పూర్తి చేయాలిలిగ్రామ పంచాయతీల పని తీరుపై సమీక్షించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లిఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీల విధులు పక్కాగా జరిగేలా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామ పంచాయతీల పనితీరుపై అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతిల పరిధిలో నూతన భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయాలని, లే ఔట్ అనుమతుల జారీ వివరాలు పక్కగా నమోదు చేయాలని సూచించారు.గ్రామ పంచాయతీలలో నిర్దేశిత లక్ష్యం మేరకు 100 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో వ్యాపారస్థుల ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ జరిగేలా చూడాలని, గ్రామ పంచాయతీలలో ఉండే సెల్ టవర్ల నుంచి ఫీజు సకాలంలో వసూలు చేయాలని, నూతన సెల్ టవర్ ఏర్పాటు ప్రతిపాదనలు సకాలంలో డిస్పోస్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.
గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్య తీసుకోవాలని, మల్టీ పర్పస్ వర్కర్లకు వేతనాలు, సీసీ చార్జీలు, ట్రాక్టర్ లోన్ రీ పేమెంట్ అమౌంటు సకాలంలో చెల్లించాలని అన్నారు. ఉపాధి హామీ క్రింద మంజూరు చేసిన అభివృద్ధి పనులను గ్రామసభల ద్వారా ఆమోదింపజేసుకొని వెంటనే గ్రౌండ్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఎంపిడిఓలు, ఎం.పి.ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మధు నరసింహ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించిన తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మందుల సామెల్



**ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక తుంగతుర్తి నియోజకవర్గం** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మనిమద్దె గ్రామానికి చెందిన మాదు నరసింహ మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబానికి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఈ విధంగా మాట్లాడుతూ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర నాయకులు ఇటుకల చిరంజీవి మండల అధ్యక్షులు సమరం రెడ్డి అడ్డగూడూరు మండల అధ్యక్షులు లింగయ్య యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్ల రామచంద్రు, ఒగోటి శంకర్, లింగాల శ్రీను, దొంతురు అనిల్,తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## - బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఈశ్వర్ లి



**మనప్రజా ప్రతినిధి//సిద్దిపేట అర్బన్ శుక్రవారం 22** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఓం ప్రకాష్ గారి అధ్యక్షతన జరిగిన సిద్దిపేట పట్టణంలో జరిగిన జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఈశ్వర్ గారు విశిష్ట అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి గారు హాజరై మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్ లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తూ మహనీయుల పూలే అంబేద్కర్ కాన్సిరాం గార్ల ఐడియాలజిని ప్రతి ఇంటికి చేరవేస్తూ స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి దేగల వెంకటేశ్వర్లు, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్, ఆ ప్రధాన కార్యదర్శి ఇనగందుల శంకర్ జిల్లా కార్యదర్శి కొండల్లో నరేష్, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు రమేష్, అసెంబ్లీ ఇన్చార్జ్ పంగబాబు, గజ్వేల్ అసెంబ్లీ అధ్యక్షుడు కానుగుల రమణాకర్, హుస్నాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు వేల్పుల రాజు, కనక ప్రసాద్, సిద్దిపేట అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సంపత్, నంగునూరు మండల అధ్యక్షుడు ముంద్రాతి లింగం, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు కర్రె హరికిరణ్ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు గోపాలపురం ప్రసాద్ మరియు స్థానిక బిఎస్పి పాల్గొన్నారు.

# ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా** ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అక్కడ పోలీస్ సిబ్బంది క్వార్టర్స్ కోసం కేటాయించిన స్థలాన్ని కూడా పరిశీలించారు.పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులను పరిశీలించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని,ఏమైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలతో న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ వాటిని పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు.రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న పోలీస్ స్టేషన్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలని,గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలని సూచించారు.కోడిపందాలు,జూదం అలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బందిని వర్టికల్స్ వారీగా వారి పని సామర్థ్యాన్ని గురించి తెలుసుకున్నారు.ఎవరికి కేటాయించిన విధులను వారిని సక్రమంగా నిర్వర్తించాలని తెలియజేసారు.విధులపరంగా ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ కరుణాకర్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సైలు యాయాతి రాజు,శివరామకృష్ణ,దమ్మపేట ఎస్సై సై కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి



**నేరేడుచర్ల :( మన ప్రజాప్రతినిధి దినపత్రిక )** నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈనెల 23న జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళన జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ పిలుపునిచ్చారు.
శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగల 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటమే ఎస్సీ వర్గీకరణ లక్ష్యం గా మాదిగల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సభకు ముఖ్య అతిథులు మాదిగ ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని కావున విద్యార్థులు విద్యావంతులు కవులు కళాకారులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు ఇంజమూరి పున్నయ్య ఇంజమూరి మల్లయ్య ఉబ్బేపల్లి సైదులు వడ్లమూడి ఉపేందర్ ఇంజమూరి వెంకన్న సిద్ధపంగు రామకృష్ణ ఎడవల్లి చంద్రయ్య మందకాంతయ్య ఇంజమూరి రాజేష్ వింజమూరు వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు మచ్చ బిక్షం పోతుగంటి మధు మచ్చ గోపాల్ సిద్ధపంగా సైదులు ఇంద్ర పెల్లి అభి విద్యాసాగర్ నవీన్ కార్తీక్ పాల్గొన్నారు